క్లుప్తంగా

తహసీల్దార్ రామకోటేశ్వరరావుకు అభినందనలు



గుడివాడ టౌన్:సమస్యలను దృష్టిలో ఉంచుకుని అడిగిన వెంటనే రెండు రేషన్ షాపులు మంజూరు చేయడం అభినందనీయం అని టిడ్కో కాలనీ వాసులు అన్నారు. గురువారం తహసీల్దార్ రామ కోటేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు టిడ్కో కాలనీలో జీవనం సాగిస్తున్నారని రేషన్ వాహనాల ద్వారా రావడంతో ఇక్కడి ప్రజలకు రేషన్ షాపుల అవసరం లేకుండా పోయిందన్నారు. కాలనీలోని వృద్ధులు, వితంతువులు అనేకమంది పట్టణంలోని చివరి ప్రాంతాలకు సైతం వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన సమస్య తలెత్తిందని పేర్కొన్నారు. తహసీల్దార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రేషన్ షాపులు మంజూరుచేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగబాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తొలిరోజే 90 శాతం హాజరు



మొవ్వ: వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు గురువారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో 4592 మంది విద్యార్థులకు 4163 మంది తొలిరోజు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారులు ఎస్.శివ శంకరరావు, కె.శ్రీలక్ష్మి తెలిపారు. 90 శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాఠశాలలకు తరలివచ్చారు.

18న పామర్రులో జాబ్ మేళా




పామర్రు:నిరుద్యోగ యువతకు ఈ నెల 18న పామర్రులో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం జాబ్‌మేళా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు పామర్రులోని ఎస్‌కేఆర్ఆర్ జెడ్పీ హైస్కూల్ ఎదురుగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీ ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం



తోట్లవల్లూరు:పరిసరాల శుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని డాక్టర్ మాధవి తెలిపారు. మలేరియా మాసోత్సవాలను పురస్కరించుకుని తోట్లవల్లూరులో గురువారం ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య ఉపకేంద్రంలో మలేరియా, టీబీ వ్యాధులపై డాక్టర్ మాధవి అవగాహన కలిగించారు. ధూమపానం, మద్యపానంకు దూరంగా ఉండాలని సూచించారు. 104 సిబ్బంది రోగులకు మందులను అందజేశారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ బాబు, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, ఏఎన్ఎం మేరీ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం



కైకలూరు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్న బియ్యంతో రుచికమరమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను తహసీల్దార్ ఎండీ ఇబ్రహీం ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఆదేశాల మేరకు కైకలూరులోని ఓరియంటల్ స్కూల్, ఉర్దూ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం పని తీరును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు పథకం అమలు తీరును పర్యవేక్షించాలని సూచించారు.

రహదారులపై గోవుల సంచారంతో ఇక్కట్లు!

- బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కొందరు పశుపోషకులు
- రోడ్లపైకి గోవులను వదిలేస్తున్న వైనం
- సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల ఆందోళన



వైఎస్సార్ బ్రిడ్జిపై రోడ్డుకు అడ్డంగా ఉన్న గోవులు

గుడ్లవల్లేరు:మండల కేంద్రంలోని కొందరు పశుపోషకులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. మూగజీవాలను పట్టించుకోకుండా రోడ్లపై వదిలేస్తున్నారు. దీంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. గుడ్లవల్లేరు వైఎస్సార్ బ్రిడ్జి, బస్టాండ్ సెంటర్‌లోని ప్రధాన రహదారి వెంబడి దారంతా పశువుల పరమైంది. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో రాత్రింబవళ్లు ఈ పశువులు నిత్యం సంచరిస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువుల యజమానులు పాలు పిండుకుని వాటిని రోడ్లపైకి వదిలేస్తున్నారు. వాటికి తోడు చిన్న దూడలను సైతం రహదారులపైకి వదులుతుండటంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. పశువులను రోడ్లపైనే వదిలివేయడంతో అవి అడ్డంగా తిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నాయి. ఆకస్మాత్తుగా రోడ్లపైకి వస్తుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు పశువులకు సరైన మేత లేక సమీపంలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తింటున్నాయి. దీంతో అవి తీవ్ర అనారోగ్యాల పాలై మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ, పోలీసు అధికారులు స్పందించి పశు సంచారాన్ని అరికట్టి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఆయా యజమానులకు హెచ్చరికలు జారీ చేయాలన్నారు.

మూగ జీవాలకు విముక్తి....

ఇటీవలే గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామ శివారులో అక్రమంగా కబేళాకు తరలిస్తున్న గోవులకు విముక్తి కలిగింది. స్థానిక పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు కబేళాకు అక్రమంగా 22 ఆవు దూడలను తరలించే యత్నాన్ని అడ్డుకున్నారు. గో సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. గోవులను సంరక్షించే నిమిత్తం పెద ముత్తేవి గోశాలకు పంపించారు.

చర్యలు తప్పవు



గోవులను కబేళాలకు తరలించే పనులు ఎవరు చేసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. అలాగే రోడ్లపై ఆవులను వదిలేసే యజమానులపై సైతం చర్యలు తప్పనిసరిగా ఉంటాయి. ఆ గోవులను వారి ఇంటి వద్దనే పోషించుకోవాలి.

– ఎస్.వి.వి.సత్యనారాయణ, ఎస్.ఐ

యజమానుల్ని హెచ్చరించాం



ప్రధాన రహదారులపై సంచరిస్తున్న పశువులకు సంబంధించి ఫిర్యాదులు తమకు వస్తున్నాయి. ఆ గోవుల యజమానులకు నోటీసులు ఇచ్చి హెచ్చరిస్తున్నాం. ఆ సమయంలో మాత్రం పశువులను రోడ్లపై వదలబోమని చెబుతున్నారు. ఆ తర్వాత మళ్లీ యథావిధిగా రోడ్లపై వదిలేస్తున్నారు. వారు స్పందించకపోతే వాటిని గోశాలకు తరలిస్తాం.

– జె.నరసింహారావు, గుడ్లవల్లేరు గ్రామ కార్యదర్శి

వైఎస్సార్ సీపీలో పలువురికి పదవులు

నందివాడ: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల కమిటీలో పలువురికి పదవులు దక్కాయి. రెండు రోజుల కిందట ఈ మేరకు నియామక ఉత్తర్వులు ఇచ్చారు. అందులో భాగంగా పార్టీ మండల ఉపాధ్యక్షులుగా లింగం సుందర్‌రావ్, కొలకలేటి భవానీప్రసాద్, జనరల్ సెక్రెటరీలుగా తుమ్మలపల్లి సతీష్, బేతపూడి నవరత్నరాజు, సగుర్తి సాయిబాబా, జుజ్జువరపు అనిల్. సెక్రటరీలుగా నున్న నాగేశ్వరరావు, కొల్లారెడ్డి నారపురెడ్డి, వాసే మిల్కీ రాజ్, నల్లిబోయిన రామబ్రహ్మం, పి. సత్యనారాయణ. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా గోవాడ సముద్ర వేణి, చెడుగుండి శ్రీనివాసరావు, వంజరపు వెంకటేశ్వరరావు, ఇలపర్తి ప్రేమానందం, తోట సతీష్, రామిరెడ్డి ప్రసాద్ రెడ్డి, ముత్యాల రత్నబాయి, బోనం రాము, మాగంటి హరీష్ కుమార్, రుంజుల అబ్రహం, గోనే పండు, నువ్వుల మహేష్, రిమ్మనపూడి జనార్దన్, సరిపల్లి విజయ్ చందర్, కర్నాటి శ్రీనివాసరావు, కత్తుల జయరాజు, తులిమెల్లి జడ్జి, సరిపల్లి సంజీవ్ గాంధీ, మద్దాల బాబ్జి వీరిని నియమించడం జరిగింది.

టిడ్కో గృహాలకు రిజిస్ట్రేషన్‌లు

గుడివాడ టౌన్:టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ తిరిగి ప్రారంభమైనట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వెనుక గల కైకాల సత్యనారాయణ కళామందిరంలో గృహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. మొత్తం 2,792 గృహాలు నిర్మించామని 2,292 మంది లబ్ధిదారులకు గృహాలు అందజేశామని వెల్లడించారు. కొన్ని రిజిస్ట్రేషన్‌లు ఆగాయని వాటిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రోజుకు 500 మందికి రిజిస్ట్రేషన్లు చేసే ఏర్పాటు చేశామని వివరించారు. పూర్తి వివరాలకు టౌన్ ప్లానింగ్ లోని శ్రీనివాస్(జీ-2)ను సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పామర్రు:వ్యవసాయానికి సాగునీరు సక్రమంగా అందించే విధంగా బల్లిపర్రు లాకును అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక బల్లిపర్రు లాకుల వద్ద పలు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాకుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.30లక్షల నిధులను మంజూరు చేసిందని చెప్పారు. పీసీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, డీసీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ నేతలు జి.లక్ష్మీదాసు, జన్ను శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు లక్ష్మీ గణపతి హోమం

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆలయ ఆవరణలో హోమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. పాల్గొనదలచిన భక్తులు రూ. 516 చెల్లించి తమ గోత్రనామాలను నమోదు చేసుకోవాలని కోరారు.

సాయినాథునికి ప్రత్యేక పూజలు

పామర్రు:స్థానిక సాయినగర్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. పలు రకాల పువ్వులతో బాబాని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పావులూరి శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వినోద్ తెలిపారు. భక్త మండలి సభ్యులు బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, మధుసూదనరావు, మల్లికార్జునరావు, సాయి, రాధాకృష్ణ, సురేష్ , అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



కృష్ణాపురం అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



గుడివాడలో అక్షరాభ్యాస పూజలు నిర్వహిస్తున్న అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు



పామర్రులో చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న కార్యకర్తలు

పమిడిముక్కల: కృష్ణాపురం అంగనవాడీ కేంద్రంలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సలీమున్నీసా మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటగా నిలుస్తాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా అంగనవాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరంకి బలుసలమ్మ, ఉపాధ్యాయులు జయశ్రీ, అంగనవాడీ కార్యకర్తలు పరమేశ్వరి, ఆనంద్‌కుమారి, శివలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, గంగాభవాని, వరలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసాలు

గుడివాడ టౌన్: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గురువారం సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. సత్యనారాయణపురం లోని సెక్టార్-3 అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో విజయా ఫ్లారెన్స్ ఆధ్వర్యంలో 35 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించినట్లు సీడీపీఓ తెలిపారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్‌కు అక్షరజ్ఞానం ముఖ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్‌లు జయంతి, జ్యోతి, భవాని, ఆరీఫా, అంగన్‌వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: తోట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సూపర్‌వైజర్ సత్యశ్రీ, కార్యకర్తలు విజయ జ్యోతి, ఉమాదేవి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు. అలానే సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీహెచ్‌వో స్టీవెన్, కార్యకర్తలు ఎస్ శ్రీదేవి, కె.సుజాత, ఎన్.నీరజ, జె.ప్రేమలత, ఆశా కార్యకర్త కమలకుమారి పాల్గొన్నారు. అరండాల్‌పేట-2 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టీచర్లు ఆర్.ప్రేమకిరణ్, కె. రత్నశ్రీ, బి.పద్మజారాణి, పి.వెంకటలక్ష్మి, ఎస్.జయలక్ష్మి, పి. లక్ష్మి పాల్గొన్నారు. మండల పరిధి పెదమద్దాలి-2 అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం గ్రామసర్పంచ్ జి.విజయ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సూపర్‌వైజర్ ఎస్ విజయకుమారి, సచివాలయసిబ్బంది శ్యామ్, ఎంఎస్‌కె సుకన్య, ఏఎస్‌ఎం వీరాంజనేయ, ఆశావర్కర్ అంగన్‌వాడీ టీచర్లు కె.విజయలక్ష్మి, డి.భవాని తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి(మొవ్వ):మన అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గురువారం కూచిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు కేంద్రాలు సంయుక్తంగా నాలుగో నంబర్ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. కూచిపూడి సెక్టార్ సూపర్‌వైజర్ ఏఎస్ కళ్యాణి పర్యవేక్షణలో ఆరుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఆమెతోపాటు ఎస్ఎం ఆఫ్‌కూచిపూడి ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కూనపరెడ్డి లక్ష్మీ కళ పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎం.సరస్వతి, టి. సుజ్ఞానం, బి.వీరకుమారి, ఆర్.నాగమణి, తల్లులు పాల్గొన్నారు.

చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం

తోట్లవల్లూరు:అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మంచి పౌష్టికాహారం, ఆట, పాటలతో కూడిన విద్య అందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరి సూచించారు. మండలంలోని పెనమకూరు అంగన్‌వాడీ కేంద్రం(2)లో సామూహిక అక్షరాభ్యాసాలు గురువారం జరిగాయి. మూడేళ్ల వయస్సున్న చిన్నారులతో నాగమల్లేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు అక్షరాభ్యాసాలు చేయించారు. ఎంపీటీసీ మరీదు మధుబాబు, ఉపాధ్యాయురాలు లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతి, కోకిలారాణి పాల్గొన్నారు.

నందివాడ:సెక్టారు మహిళా సమాఖ్య కార్యాలయంలో అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి డేవిడ్ రత్నరాజు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందర్నీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈవోపీఆర్డి ఎం.అమీర్‌బాషా ఏవో కోటేశ్వరరావు డీటీ ఎన్.కిషోర్, ఏపీఎం వసంతరావు, ఐసీడీఎస్ సూపరవైజర్ ఎస్. నాగశిరీష తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు:మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇ.వాణి చేతుల మీదుగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ కార్యదర్శి జె.నరసింహారావు, సచివాల ఉద్యోగులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్య, రుచికర భోజనం అందిస్తోందని ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ దీప్తి అన్నారు. కైకలూరు 16వ వార్డు వెలంపేట అంగన్‌వాడీ కేంద్రం వద్ద మూడు సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దీప్తి మాట్లాడుతూ పిల్లలను ఆకట్టుకునే విధంగా కేంద్రాల్లో బోధన సామగ్రి ఉన్నాయన్నారు. సూపర్‌వైజర్ శ్యామలా గౌరీ, మీనా కుమారి, కల్యాణి, ఉష, వెంకటేశ్వరమ్మ, సహాయకురాలు శ్యామలా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కూచిపూడిలో అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ తదితరులు



పెనమకూరులో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న నాగమల్లేశ్వరి



పిల్లలతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈఓ

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం



గ్రామ కమిటీ నాయకులను అభినందిస్తున్న జిల్లా అధ్యక్షుడు డీఎన్నార్

జిల్లా అధ్యక్షుడు డీఎన్నార్

కైకలూరు: వైఎస్సార్ సీపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల మాదిరిగా పని చేయాలని పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కైకలూరు పార్టీ కార్యాలయం వద్ద ఉనికిలి, తాడినాడ, చింతలపూడి గ్రామాలకు పార్టీ గ్రామ కమిటీల నియామక పత్రాలను గురువారం అందించారు. డీఎన్నార్ మాట్లాడుతూ పార్టీలో అంకిత భావంతో పని చేసిన వారికి సముచిత గౌరవాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో దాదాపు గ్రామ కమిటీలు తుది దశకు చేరాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ పేదలకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ కూసనపూడి కనకదుర్గా రాణి, యువ నాయకులు దూలం వినయ్ కుమార్, కైకలూరు, మండవల్లి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు, బేతపూడి ఏసేబురాజు, నాయకులు పంజా రామారావు, సమయం వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఐ-బాల్స్ సేకరణ చైర్మన్ ముప్పిడి మృతి

– నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు



కైకలూరు: వాసవీ క్లబ్ ఐ-బాల్స్ చైర్మన్ ముప్పిడి సత్యనారాయణమూర్తి (75) అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించారు. ఆయన అనేక సంవత్సరాలుగా దాదాపు 70 జతల నేత్రాలను సేకరించారు. సత్యనారాయణ మూర్తి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. అనారోగ్యం కారణంగా ఆశ్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ముప్పిడి నేత్రాలను సైతం దానం చేశారు. అగ్రిగోల్డ్ అసోషియేషన్‌లో కూడా ఆయన కీలకపాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి జయ శ్యామలా మాల్యాద్రి, అగ్రిగోల్డ్ నాయకులు చక్కా జగన్‌మోహన్‌రావు. ఆర్య వైశ్య ప్రముఖులు లక్కింశెట్టి మోహన్, చలువాది నరేంద్ర, బొగ్గవరపు శ్యామ్, గ్రంధి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు ముప్పిడి మృతదేహానికి నివాళులర్పించారు.

పేద మెరిట్ విద్యార్థినికి రూ.80 వేల ఆర్థిక సాయం



కళాశాల యాజమాన్యానికి చెక్కు అందజేస్తున్న ఫౌండేషన్ డైరెక్టర్ పీఎస్ఆర్

పెదమద్దాలి(పామర్రు): గ్రామానికి చెందిన మనం వనం ఫౌండేషన్ డైరెక్టర్ పెనుమాల శ్రీనివాసరావు (పీఎస్ఆర్) సౌజన్యంతో పేద మెరిట్ విద్యార్థికి ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి గ్రామానికి చెందిన తురిమెళ్ల మైనర్ బాబు కుమార్తె యోగిత భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతోంది. ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు ఆపేయాలని నిర్ణయించుకున్నది. ఈ విషయాన్ని తెలుసుకున్న పీఎస్ఆర్ వెంటనే భీమవరం వెళ్లి కళాశాల వారితో యోగిత విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది రూ .1.50 లక్షలు చెల్లించాలని కళాశాల మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. వెంటనే పీఎస్ఆర్ ప్రస్తుతానికి తన వద్ద ఉన్న రూ.80 వేలను చెక్కు రూపంలో కళాశాల యాజమాన్యానికి అందజేసి యోగిత చదువు కొనసాగించాలని మిగిలిన నగదుని కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు. అంతే కాకుండా చదువు నిమిత్తం అన్ని విధాలుగా ఆదుకుంటామని పీఎస్ఆర్ మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నత్తా రవి, నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

ట్రాలీ ఢీకొని వృద్ధుడి దుర్మరణం

నందివాడ: ప్లాక్లెయిన్ ట్రాలీ ఢీకొని వృద్ధుడు దుర్మరణం చెందిన ఘటన టెలిఫోన్ నగర్ వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... రావూరి భిక్షం (69) అనే వ్యక్తి తన స్వగ్రామమైన అరిపిరాల నుంచి ద్విచక్ర వాహనంపై గుడివాడ వెళ్తుండగా టెలిఫోన్ నగర్ వద్దకు వచ్చే సరికి ప్లాక్లెయిన్ వాహనం వెనక్కి రివర్స్ చేస్తుండగా భిక్షంకి తగిలి తీవ్ర గాయమైంది. వైద్యం నిమిత్తం గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపారు.

ఆక్వా ఉత్పత్తుల ధరలు పెంచండి

సీపీఎం నాయకులు బలరాం



మాట్లాడుతున్న బి.బలరాం, పక్కన నాయకులు

కలిదిండి(కై కలూరు): ఆక్వా రంగం ద్వారా ప్రభుత్వానికి రూ.వేల కోట్ల ఆదాయం సమకూరుతున్నా రైతులు పండించే ఉత్పత్తులకు సరైన ధరలు దక్కడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బలరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. కలిదిండి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్వా సీడ్, మేతలు, మందుల ధరలకు అనుగుణంగా చేపల, రొయ్యల ధరలు పెరగడం లేదన్నారు. ప్రభుత్వం నాణ్యమైన సీడ్‌ను రైతులకు సరఫరా చేయాలని కోరారు. అదే విధంగా విద్యుత్ సబ్సిడీలను, ఆక్వా రైతులకు ఎన్నికల హామీల మేరకు వర్తింప చేయాలని కోరారు. కలిదిండి మండలంలో చినతాడినాడ, మూలలంక, పెదలంక వరకు ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం కలిదిండి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, కార్యకర్తలు జక్కుల మహేష్, అర్థాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారి ఇలా.. బడికి వెళ్లేది ఎలా?



తోట్లవల్లూరు:అధ్వానపు రహదారితో అవస్థలు పడుతున్నామని మండలంలోని రొయ్యూరు శివారు తోడేళ్లదిబ్బ లంక గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది అక్టోబర్‌లో కృష్ణానదికి వచ్చిన వరద కారణంగా దెబ్బతిన్న తమ రహదారిని ఇంతవరకు అభివృద్ధి చేయలేదని అంటున్నారు. పాఠశాలలు ప్రారంభిస్తున్న నేపథ్యంలో వర్షాలతో బురదమయంగా మారిన రహదారిపై విద్యార్థులు బడికి ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి చెందిన సుమారు 40 మంది కిపైగా బాల, బాలికలు వల్లూరుపాలెం జెడ్పీ పాఠశాల, ఉయ్యూరు, విజయవాడ ప్రాంతాల్లోని పలు కళాశాలల్లో చదువుకుంటున్నారని, దారుణంగా ఉన్న రహదారిపై రాకపోకలు ఎలా సాగించాలని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తోడేళ్లదిబ్బలంక వాసులు కోరుతున్నారు.